సంపుటి : 6
సంచిక : 6
సెప్టెంబర్ : 2006

రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల :
రూ. 20/-

ముఖచిత్రం పెయింటింగ్ : **బాపు**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

మొగుడి మానేజ్‌మెంట్ - కవనశర్మ ... 11
పరిచ్యుతుడు - కె.వి. రమణరావు ... 21
కథాపీఠం కథ :: శిక్ష - బలభద్రపాత్రుని రమణి ... 32
కథాప్రహేళిక కథ :: మహమ్మారి- ఎమ్. సుగుణారావు... 45

## సీరియల్ రచనలు

వీర విక్రమార్కము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 14
ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 27
కలలు కాజేయకు... - శ్రీఉదయిని... 40
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 50

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ ... 6
నిర్వహణ : సత్యం మందపాటి
అమెరికా ఆటవెలది కబుర్లు - నిశాపతి ... 39

## కవితాలంకారికులు

శారదామణి ... 38
చంద్ర ... 59
చంద్ర ... 93

## చంద్రోదయం
(53 - 98)

- బాపు
- కాళీపట్నం రామారావు
- ఇంద్రగంటి శ్రీకాంతశర్మ
- అన్వర్
- బి.వి. సత్యమూర్తి
- పి.సి.సి. జోషి
- యండమూరి వీరేంద్రనాథ్
- అన్వర్
- వేమూరి సత్యనారాయణ
- పి. రాజేశ్వరరావు
- కిరణ్‌ప్రభ
- డి. వెంకట్రామయ్య
- రాళ్ళపల్లి
- కేతు విశ్వనాథరెడ్డి
- కాశీభట్ల వేణుగోపాల్
- శంకర్
- సజీవనది (ప్రత్యేక కథనం) - ప్రఖ్య వంశీ
- ఒక 'ఏకలవ్యుడు' - పురాణం సుబ్రహ్మణ్యశర్మ
- కన్నీటి ముత్యాలు (కథ) - భార్గవీచంద్ర
- వెన్నెల ఆశ్చర్యపోయింది (కథ) - చంద్ర
- ఎడారీ - ఎఱ్ఱగులాబీ (కథ) - వసుంధర

## సలహాదార్లు

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



## మార్కెటింగ్

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-500 044
ఫోన్: 27612041

**సంపాదకుడు**
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**1960** ప్రథమార్థంలో ఓ రోజు – నారాయణగూడా బస్టాండు – అప్పుడే యువకులుగా రూపాంతరం చెందుతున్న ఇద్దరు కుర్రాళ్ళు – ఒకతను చేతిలో ఉన్న చిన్న చిన్న బొమ్మలు చూసుకుంటూ ఉంటే మరొకతను, "బొమ్మలేస్తుంటావా?" అనడిగేడు. 'అవు'నని సమాధానం చెప్పి, "మా నాన్నకి ఆప్‌కోలో ఉద్యోగం. వాళ్ళ 'నేత' పత్రిక్కి బొమ్మలిచ్చి వస్తున్నా – పక్క వీధిలోని పల్లా దుర్గయ్యగారి కాంపౌండ్‌లో మా యిల్లు" అన్నాడు. ఆ ఇద్దరం నేనూ, చంద్ర! అదీ మా పరిచయం. అప్పుడు తనో పెద్ద ఆర్టిస్టవుతాడనీ, నేను కథలు రాస్తాననీ – పత్రిక పెడతాననీ మా యిద్దరికీ తెలీదు. అయితే మంచి కథలు చదవడం పట్ల అనురక్తీ, బాపు బొమ్మల పట్ల ఉన్న అఖండ అభిమానమూ మమ్మల్ని కట్టిపడేసి మిత్రుల్ని చేశాయి.

22.7.1962న రెడ్డీ కాలేజీలో సెవెన్ స్టార్ సిండికేట్ వారు మొట్టమొదటి 'బాపు చిత్రకళా ప్రదర్శన' ఏర్పాటు చేశారు. పాలోమంటూ కలిసి వెళ్ళాం. అదే మొదటిసారి బాపుగార్ని చూడ్డం. ఆ తర్వాత 'బాపురమణీయం' ఆవిష్కరణ (1990) సందర్భంగా విజయవాడ వెళ్ళి రెండోసారి ఆయన్ని దగ్గిరగా చూసేం. వీటన్నింటికీ కారణం బాపుగారంటే మాకున్న అభిమానమే కాకుండా చంద్ర ఆయన ఏకలవ్య శిష్యుడు కావడం. షష్టిపూర్తి సందర్భంగా బాపుగారు అతని పెయింట్ వేసిచ్చి ఆశీర్వదించడం చంద్రకు చంద్రుడు చేతికందినంత! ఎంత సంబరపడిపోయాడో 'గురువుగారి' ఆప్యాయతకూ, అభిమానానికీ!

చంద్ర మిత్రబృందం విస్తృతి అందరికీ తెలిసిందే! అయితే అతనికి ఎక్కువ సంవత్సరాల నుంచీ తెలిసింది డా. సి.నారాయణరెడ్డిగారి తర్వాత నన్నే! అందరి మిత్రుల్లాగే మేఁవూ అలుగుతుంటాం, కొట్లాడుకుంటాం – అయితే అది తాత్కాలికమే! మేమూ మామూలు మనుషులమేగదా మరి!

ఇలా రాద్దామని కూచుంటే ఎన్నెన్నో విశేషాలు గుర్తొస్తున్నాయి. ఓ అరడజను సంచికలకు సరిపడా జ్ఞాపకాలున్నాయి. అందుకే, 1960–70 కాలంలో తను నాకిచ్చినవీ, నేను తన్నడిగి తీసుకుని ఇన్నేళ్ళుగా దాచుకున్న అతని బొమ్మలు, అసంపూర్ణ చిత్రాలు, రాతలు... దొరికినంతవరకూ వెదికి తీసి ఈ సంచికను అలంకరించాను. ఇవన్నీ ఎదుగుతున్న ఒక చిత్రకారుడి 'వర్క్ మూడ్'ను, వివిధ స్టైయిల్లో కొంతలో కొంత తెలియజేయగలవనుకుంటున్నాను. అలాగే కొందరు ఆత్మీయ మిత్రుల స్పందనలు, యువ, జ్యోతి దీపావళి సంచికలు; అపరాధ పరిశోధనల్లోని కార్టూన్లు ఈ సంచిక నిండా నవ్వులు పూయిస్తాయి. ఇదంతా నోస్టాలిజియా అనుకుంటే కాదనడానికేం లేదు. నిజఁవే!

బొమ్మలు వేయటం ఆలస్యం చేస్తాడనే అపప్రథ చంద్ర మీద ఉంది. అయితే ఎందుకు ఆలస్యం అవుతోంది అని సవ్యంగా ఆలోచిస్తే కారణం బోధపడుతుంది. వేయించుకునేవాళ్ళు తమకేం కావాలో, ఎలా కావాలో ఇదమిద్ధంగా చెప్పని సందర్భాల్లో ఏం వేయాలో నిర్ణయించుకోడానికే తను ఎక్కువ సమయం తీసుకుంటాడు. అనుకున్న బొమ్మ వేయడం తనకి గంటల్లో పని. స్వవిషయమే చెప్తాను – విశాఖ నుంచి 'రచన' వెలువడ్తున్న రోజుల్లో ఓసారి రెండు సంచికలు ఒకేసారి తయారు చేయాల్సి వచ్చింది. ఖచ్చితంగా రెండు రోజుల్లో రెండు కవర్ పేజీలు, పద్దెనిమిది కథాచిత్రాలు, ఇరవై కార్టూన్లు తయారుచేసిచ్చాడు. 2000 జన్మదిన సంచికకి పది రోజుల్లో నూటపదహారు కార్టూన్లు గీసిచ్చాడు. దటీజ్ చంద్ర!

పదేళ్ళ నుంచీ అందరితోపాటుగా నేనూ పోరుతుంటే చివరాఖరికి అకస్మాత్తుగా షష్టిపూర్తి సందర్భంగా కార్టూన్ బుక్ వేయాలని నిర్ణయించుకుని, దాన్ని ప్రచురించే అవకాశం నా కిచ్చాడు – స్నేహధర్మంగా. అందుకు చంద్రకి కృతజ్ఞతలు చెప్పలేను – తనకన్నా రెండేళ్ళ పద్దెనిమిది రోజులు పెద్దవాణ్ణి కాబట్టి. మా అనుబంధానికి ఇదొక తీపి గుర్తుగా మిగిలిపోతుంది. అంతే!

షష్టిపూర్తి సందర్భంగా చంద్రకి 'రచన' చిత్రకారుల, కార్టూనిస్టుల,
రచయితల తరఫున శుభాభినందనలు తెలియజేస్తూ....



**166**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | అమెరికా బేతాళుడి కథలు *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 2. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 3. | తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి! | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | చెట్టు క్రింద చినుకులు | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 5. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | ... | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మేడ్ ఇన్ అమెరికా | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 7. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 8. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 10. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 11. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 12. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 13. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 14. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 15. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 16. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 17. | ఎన్నారై కథలు | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 18. | చీకటిలో చందమామ *(నవల)* | సత్యం మందపాటి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 19. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 20. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 21. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 22. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 23. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 24. | ఆత్మధృతి | ఆదూరి వెంకట సీతారామమూర్తి | ... | రు. 80-00 | రు. 70-00 |
| 25. | వెలుగు వాకిట్లోకి.... | శ్రీరాజ్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 26. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 27. | మధుమేహంపై విజయపథం | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 28. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 29. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | ... | రు. 30-00 | రు. 25-00 |
| 30. | ఇరాక్ డైరీ | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 31. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 32. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 33. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 34. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 35. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 36. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 37. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 38. | అర్థానుస్వారం | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 39. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 40. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 41. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 42. | రమణీయం | అనామకుడు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 43. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 44. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 45. | బంధం | ఆర్నాద్ కథలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 46. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 47. | అమెరికామెడీ కథలు | వంగూరి చిట్టెన్ రాజు | ... | రు. 100-00 | రు. 80-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. V.P.P. పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044








(మిగతా భాగం పత్రికలో చదవండి)




సైజు : 1/4 డెమీ

పేజీలు : కొన్ని వందలు - ఓ వంద రంగుల్లో!

ఖరీదు : కొన్ని వందలే!

ప్రచురణకు ముందే కొనుగోలు పథకం లభ్యం!

పూర్తి వివరాలు వచ్చే సంచికలో....

ఇది

కాహిని బుక్ ప్రెస్స్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

వారి

ప్రతిష్ఠాత్మక ప్రచురణ

కథాపీఠం

# శిక్ష

> "అహానికి సహనాన్ని మించిన ఆయుధమే లేదు"
> – వసుంధర



బలభద్రపాత్రుని రమణి

ప్రొద్దుటే 'వరవీగా మృదుపాణీ.....' అని మేడ మీద సంగీతం టీచర్ పిల్లలచేత సాధన చేయిస్తోంది. వంట గదిలో పొగలు చిమ్ముతున్న కాఫీ, వంటమనిషి మీనాక్షి లోటాలోంచి గ్లాసులోకి నురగలు కక్కేటట్లు చల్లారుస్తోంది.

చీర మీద ఎంబ్రాయిడరీ కుడ్తున్న వీణ మోగుతున్న డోర్ బెల్ శబ్దానికి చీర అక్కడ పెట్టి లేచి వెళ్ళి తలుపు తీసింది.

ఎదురుగా వీణ ఆడబడుచు వర్ధని నిలబడి ఉంది.

"రండి వదినా....." – వీణ పక్కకి జరిగి ఆహ్వానించింది.

''మా తమ్ముడు ఇంట్లో వున్నాడా? ఇంకా నువ్వు కాలేజీ కెళ్ళలేదా?.... పిల్లలు సంగీతం పాఠంలో వున్నారల్లే వుందీ...." అని ఆవిడ ప్రశ్నల మీద ప్రశ్నలు వేస్తూ లోపలికి వచ్చింది.

"మీ తమ్ముడు కేంప్ వెళ్ళారు .... నా కివాళ కాలేజీ లేదు. సాయంత్రం ఏన్యువల్ డే ఫంక్షన్.... అందుకే ఎప్పుడో వదిలేసిన ఈ కుట్టుపని పూర్తి చేస్తున్నాను" అంది వీణ.

మీనాక్షి ఇద్దరికీ కాఫీలు తెచ్చి అందిస్తూ, "బావున్నారా అమ్మా....పిల్లలు బావున్నారా?" అని పలకరించింది.

వర్ధని కాఫీ అందుకుని సమాధానాలు ఇచ్చింది. ఆ తర్వాత వీణతో "ఈ మధ్య ఒక పెళ్ళిలో సుమిత్ర అనే ఆవిడ్ని కలిసాను... ఆవిడా మన విద్యాధర్ ఒకే ఆఫీసు..." – ఆవిడ చెప్పడం ఆపి కాఫీ సిప్ చేసింది.

వీణ పక్కన పెట్టిన చీర చేతిలోకి తీసుకుంది.

"గత కొద్ది రోజులుగా.... నీ ఇంట్లో జరుగుతున్న విషయాలేవీ... నా దాకా నువ్వు రానియ్యడం లేదని అర్థమైంది"

అందావిడ కాస్త కినుకుగా.

వీణ కుట్టడం ఆపి, "ఏ విషయాలో" అంది.

"అదే.... విద్యా.... ఆ అమ్మాయి ఎవర్తోనో తిరుగుతున్నదట కదా!.... ఇల్లు పట్టడం లేదుటా... ఇలాంటివి నాకు ఎవరో ముక్కూ, మొహం తెలీని ఆవిడ చెప్తే తెలియాలా?" ఆవేశం వల్ల ఆవిడ స్వరం పెంచుతూ అడిగింది.

వీణ మొహం గంభీరంగా మారింది.

"ఆఫీసులో అంతా వాళ్ళు పెళ్ళి చేసుకుంటారు అనుకుంటున్నారటగా!..... ఇంకా ఎందుకు ఇలా ఊరుకుంటున్నావు? వాడ్ని నిలదియ్యక పోయావా?.... నాతో చెప్తానని అనక పోయావా?"

వీణకి నవ్వొచ్చింది. చిన్నగా నవ్వింది.

"నవ్వుతావేంటీ?" ఆవిడ కోపంగా అడిగింది.

"మీతో చెప్తే బెదిరే వయసు కాదు... గోడ కుర్చీ వేయిస్తే బుద్ధొచ్చే వయసు అసలు కాదు!.... ఇలాంటివి భార్యగా నాకెంత చిన్నతనంగా వుంటాయో ఒకసారి ఆలోచించండి.... నీ కన్నా ఇంకో స్త్రీ వల్లే నాకెక్కువ ఆనందం కలుగుతోంది అన్నట్లు ప్రవర్తించే భర్తవల్ల ఎంత అవమానపడ్తున్నానో ఆలోచించండి... ఇంకా దీన్ని నలుగురితోనూ చెప్పి.... పంచాయితీ పెట్టేయమంటారా?" – వీణ గొంతులో ఆవేదన వల్ల వణుకొచ్చింది.

వర్ధని ఏదో అనబోయి మీనాక్షి రావడంతో ఆగిపోయింది.

"ఫరవాలేదు... ఆరు నెలలుగా ఈ ఇంట్లో ఎన్నో గొడవలు... పబ్లిక్‌గానే జరుగుతున్నాయి.... పనివాళ్ళకి అన్నీ తెలుసు" అంది వీణ.

"వీడికి ఇదేం పొయ్యేకాలం!" వర్ధని బాధపడింది.

పైన సంగీత పాఠం ఆగిపోయింది.

"సంగీతం టీచర్‌కి కాఫీ ఇచ్చావా?" వీణ మీనాక్షిని అడిగింది.

"ఇచ్చానమ్మా" అని మీనాక్షి ఖాళీ గ్లాసు



తీసుకుని వెళ్ళిపోయింది.

"వదినా.... ప్రతి సమస్యకీ ఒక పరిష్కారం ఉంటుంది.... మీరు ఎక్కువగా ఆలోచించీ, బాధపడీ.... ఆయన్ని తిట్టీ, వాదించీ లాభం లేదు! అయినా పెద్దవాళ్ళు కాబట్టి ఒక ప్రయత్నం చేసి చూడండి! తప్పులేదు...." అంది వీణ.

వర్ధని కంట తడి పెట్టి, "ఇంత నిబ్బరంగా ఎలా వున్నావు తల్లీ?.... మొగుడు ఒకరోజు ఆలశ్యంగా వస్తేనే ఇల్లు పీకి పందిరేసి గొడవచేసే ఆడవాళ్ళని చూసాను .... ఆరు నెలలుగా ఇంత గరళాన్ని గొంతులో దాచుకుని, కలసినప్పుడు కూడా నాతో ఏ సంగతీ పెదవి విప్పి చెప్పకుండా ఎంత నిగ్రహంగా వున్నావు? నిన్ను చూస్తే ... నాకు గర్వంగా వుంది తల్లీ" అంది.

వీణ నిట్టూర్చింది. – "పరిస్థితులు!" అంది.

"ఏం....నీకేం తక్కువా? వాడితో సమానంగా చదువుకున్నావు. పదివేల రూపాయల ఉద్యోగం వుంది. మంచి లెక్చరర్‌గా సమాజంలో హోదా వుంది. ముత్యాల్లాంటి పిల్లలున్నారు... ఏ దారీ లేని దాన్లా అలా దిగాలుగా మాట్లాడ్తావేం? నేనైతే చదువు సంధ్యలు లేని మొద్దుని... మీ అన్నయ్యగారే ఇలా చేస్తే ఏడ్చి మొత్తుకోవడం తప్ప ఏవీ చెయ్యలేకపోయేదాన్ని .... నీకైతే నీ కాళ్ళ మీద నువ్వు నిలబడే సత్తా వుంది! పరిస్థితులు.... అని అలా మామూలు ఆడదానిలా మాట్లాడ్తావేం?"



## కథాపీఠం పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు '**కథాపీఠం పురస్కారం**' (రు. 1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచురణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరఫునగానీ, తమవారి తరఫునగానీ అందజేయవచ్చును. అందుకుగాను రు. 1300/- పంపవలసి ఉంటుంది.

-సం.

అంది వర్ధని.

"వదినా.... ఈ ఇల్లు చూడండి.. దీన్ని మెయిన్‌టెయిన్ చెయ్యడానికి నాకొచ్చే ఆ పదివేలు... ఏ మూలకీ రావు! పిల్లల జీతాలకి కూడా సరిపోవు! పుట్టినప్పటి నుండీ ఒక స్టాండర్డ్ ఆఫ్ లివింగ్‌కి అల వాటు పడ్డవాళ్ళని.... నా పట్టుదల కోసమో ... ఆత్మాభిమానం కోసమో తీసుకు పోయి.... వీధి బడిలో వేసి, నడిచి బడికి పొమ్మనలేను కదా!.... ఇంక మిగిలింది విడాకులకి అప్లై చేసి.... కాంపన్సేషన్ అడగడం.... పదిహేనేళ్ళ కూతురిని పెట్టు కుని.... ఇప్పుడు నేను విడిపోతే.... రేపు దాని పెళ్ళి విషయంలో ఎన్ని సమస్య లొస్తాయో అనే భయం నాలో వుంది.... ఇంక బాబు.... వాడు వాళ్ళ నాన్న మెడ చుట్టూ చేతులేసి కానీ పడుకోడు.... విడి పోయి..... వాళ్ళకి ఆ నాన్నని దూరం చెయ్యమంటారా?.... లేక నా కంటికి రెప్ప ల్లాంటి పిల్లల్ని దూరం చేసుకోమంటారా?" – డగ్గుత్తికతో ఆమె కంఠం జీరబోయింది.

"ఎందుకీ చదువులూ.... ఉద్యోగాలూ ..... విడాకుల చట్టాలూ? ఆడదాని మనో ధైర్యం మాత్రం ఎన్ని యుగాలైనా ఏమీ పెరగ లేదు!.... క్షమయా ధరిత్రి అన్నారు కదా పెద్దలు" – వర్ధని కాస్త మందలింపుగా అంది.

"నేను చెప్పిన దాంట్లో మీరు దేనికైనా .... నో అనగలరా?" – వీణ మళ్ళీ చీర ఒళ్ళోకి తీసుకుని కుడ్తూ అంది.

వర్ధని ఆశ్చర్యంగా ఆమె భుజం మీద చెయ్యి వేసి, "నీకు.... ఇదంతా బాధగా లేదూ.... రేపు వాడు నిజంగానే ఇంటికే తీసుకొస్తే?" అంది.

వీణ నవ్వి, "అంత ధైర్యం ఏ మగాడూ చెయ్యడు.... భార్య వీధిన పడి అరిచి రచ్చ చేసి.... అతనికి ఆ తెగింపు తీసుకొస్తే తప్ప" అంది.

"నీ మాటల్ని బట్టి చూస్తే నీకు విడి పోయే ఆలోచన లేదు!.... ఆపడానికి ఏ గొడవా చెయ్యడం లేదు. మరేం చేద్దా మనీ?" ఆవిడ ఇంకా ఆశ్చర్యంగా అడి గింది.

సంగీతం టీచర్ వయొలిన్ పెట్టెతో వచ్చి నమస్కారం చేసి వెళ్ళిపోయింది.

"అత్తయ్యా... ఎప్పుడొచ్చావు?" అంటూ మాధవీ.... సుమంత్‌లు పరిగెత్తుకొచ్చారు.

వీణ అక్కడినుండి లేచి కిచెన్‌లోకి వెళ్ళి మీనాక్షికి వంట ఏం చెయ్యాలో పురమాయిస్తూ వుండిపోయింది. అంతా మామూలుగా జరిగిపోతోంది.

వర్ధని నిట్టూర్చింది!

❁ ❁ ❁

విద్యాధర్ మోహం ఎర్రబడింది.

"అక్కా.... అసహ్యంగా మాట్లాడకు! మా మధ్య ఏ సంబంధం లేదు... జస్ట్ ఫ్రెండ్స్ అంటూ మోసం చేస్తే.... మీరంతా నోరు మూసుకునే వాళ్ళు! నేను అవును... ఆ అమ్మాయిని నేను ఇష్టపడ్తున్నాను... తనూ ఇంకో మగాడ్ని జీవితంలోకి రానివ్వ లేను అంటోంది... కనక... కలిసి ఉంటు న్నాం .... వీణకి ఏ లోటూ చెయ్యనూ.... అని క్లియర్‌గా చెప్తున్నానుగా!" అన్నాడు.

"కామంతో కళ్ళు కప్పుకుపోయి మాట్లా డ్తున్నావు... దేవతలాంటి పెళ్ళాన్ని కాల దన్నుకోవాలనుకుంటున్నావు! నేనూ మీ అక్క విషయంలో అలా మాట్లాడితే ఏం చేసే వాడివి?" – వర్ధని భర్త వాసుదేవరావు అరిచాడు.

వర్ధని అందుకుంది – "ఇలాంటి వగలా డులు... ఎల్లకాలం అంటిపెట్టుకుని వుండరు.... ఇంకోడు తగిలితే నిన్నూ వదిలేసి పోతుంది అది...."

"అక్కా..... ప్రణతి అలాంటి అమ్మాయి కాదు! చాలా మంచి పిల్ల..... అయినా ఇది నా స్వవిషయం. ... మీరు పెద్దవాళ్ళు అని మర్యాదిచ్చి ఇంతసేపు మాట్లాడాను.... ఇంక నాకు సహనం లేదు... వెళ్ళొస్తాను" – అతను లేచాడు.

"మరి దీనికి పరిష్కారం ఏవిట్రా?" అడిగింది వర్ధని.

"ఏమీ లేదు... నీ మరదల్ని విడాకులకి ఒప్పించు" – చెప్పి వెళ్ళిపోయాడు.

ఆవిడ నోరు తెరిచి చూస్తుండి పోయింది.

❁ ❁ ❁

"నేను చచ్చినా మీకు విడాకులు ఇవ్వను" – నిష్కర్షగా చెప్పింది వీణ.

"వీణా మొండిగా మాట్లాడకు... పిల్లలకీ నీకూ డబ్బు ఇబ్బంది రాకుండా చూస్తానంటున్నాగా" అన్నాడు విద్యాధర్.

"చూడండీ.... నేనే తప్పూ చెయ్యలేదు! డైవోర్స్ అనే పేరు నేను మొయ్యను! ఈ సంఘానికి ఎవరిది తప్పూ? ఎందువల్ల డైవోర్స్ తీసుకున్నారూ అని తెలీదు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# స్మృతి



**కస్తూరి మీనాక్షీదేవి**
**(6-11-1935 - 1-10-2005)**

**చి**త్రపువారింట పెద్దమ్మాయిగా గారాబంగా పెరిగి పదహారో యేట కస్తూరి వారింట అడుగు పెట్టి అటు పుట్టింటా ఇటు అత్తవారింటా 'మీనాక్షి' అంటే ఓ ప్రత్యేకమైన అభిమానాన్ని సంపాదించుకున్న మా అమ్మగారు, స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకుని, పశ్చిమ గోదావరి జిల్లాలో తహసీల్దారుగా నిజాయితీకి మారుపేరనిపించుకున్న వరదరాజు, సహధర్మచారిణిగా ఓపిగ్గా అందరినీ ఒకేలా ఆదరించిన సీతామహాలక్ష్మి గార్ల ప్రథమ సంతానం.

కడప నుండి మండపేటలో స్థిరపడి మంచి హస్తవాసిగల డాక్టరుగా పేరుమోసిన నరసింహారావు, తన మంచితనంతో, దానధర్మాలవల్ల సౌమ్యురాలుగా పేరొందిన సీతమ్మగార్ల కోడలు. ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా, తూర్పు గోదావరి జిల్లాలోనే కాక రాష్ట్రస్థాయిలో కూడా గుర్తింపు పొంది, 'నొప్పింపక తానొవ్వక' అనే గుర్తుండే రీతిలో రిటైరైన గణపతిరావుగారి ధర్మపత్ని.

ఎవరి మీదా ఆధారపడకుండా మన పని మనం చేసుకుని ఎదుటివారికి సహాయం చెయ్యాలనే మనస్తత్వంతో, ఉన్నంతలో పిల్లల్ని గొప్పగా పెంచుకోవాలని ఆరాటపడుతూ నాన్నగారికి, సత్ఫలహాలనిస్తూ, జీవనరథాన్ని సక్రమంగా, గౌరవంగా నడిపిన అభిమానవతి. గుర్తెరిగి మా చిన్నప్పుడు అమ్మ పేరంటాలకి, గుళ్ళకి తప్ప ఇరుగు పొరుగు వారిళ్ళకి పెత్తనాలకి వెళ్ళడం తెలీదు. ఆ రోజుల్లో 'ఇంటింటా గ్రంథాలయం' స్కీములో రామాయణ, భారత, భాగవతాది ఉద్గ్రంథాలతోపాటు, ఎన్నో పిల్లల పుస్తకాలు, మంచి పుస్తకాలని అందుబాటులో ఉంచి సత్ప్రఠనాభిలాషని కలుగచేసిన ఆదర్శగృహిణి మా అమ్మగారు.

దైవభక్తి, 'మా కొద్దీ తెల్లదొరతనము' లాంటి దేశభక్తికి సంబంధించిన కొన్ని అమూల్యమైన పాటల్ని వినడం, సేకరించి రాసుకోవడమే కాక, అప్పుడప్పుడు పాడుకోవడం, అలనాటి 'గమ్మం తెర'ల మీది నెమళ్ళ ఎంబ్రాయిడరీలు, పత్రికల నుంచి ముగ్గులు, వంటల సేకరణ... ఆమె సదభిరుచికి తార్కాణాలు. చొరబడడం, చేతనైన సహాయం చేయడం,మర్యాదకి ప్రాముఖ్యతనిచ్చి ఎవరినైనా ఒకేలా గౌరవించగలడం – ఆవిడ సహృదయతకి కొన్ని గుర్తులు.

దినపత్రికలు, వారపత్రికలు క్షుణ్ణంగా చదవడం, పోటీపడి పజిల్సు పూర్తిచెయ్యడం, హంసవరం, పామర్రు, అమలాపురం తాలూకు తీపిగుర్తులైతే, హైదరాబాదు వలస వచ్చాక కొన్నాళ్ళు టీవీ సీరియల్స్, అవి వెగటు పుట్టించే స్టేజికి వచ్చిన తదుపరి, టీవీలో వచ్చే భక్తి ప్రవచనాలు, స్వామీజీల ప్రసంగాలు, ఆధ్యాత్మిక పత్రికల పఠనం, ఇటీవల తన దినచర్యలో ముఖ్యభాగాలయ్యాయి.

ఫోను, ఈ-మెయిల్ పాపమా అని 'చిIIసౌ' నుండి 'ఆశీస్సులతో' వరకు ఒకే రీతిగా రాయగల, ముత్యాలు పరచినట్టుండే అమ్మ చేతివ్రాతతో ఉత్తరాలందుకునే భాగ్యం ఎప్పుడో కరువయ్యింది.

పాత సంప్రదాయాలు, ఆచారాల మీద ఎంత భక్తిశ్రద్ధలున్నా, విదేశాల్లో కొన్ని వీలుకానపుడు, వాటి మూలతత్వాన్ని గుర్తెరిగి పుస్తకాల పురాణాల (వి)జ్ఞానాన్ని చదవటం వరకే కాక ఆచరణలో పెట్టి, దేశకాల పరిస్థితులనిబట్టి ఆచారలని అర్థవంతంగా పాటించి సర్దుకుపోగల గొప్ప వ్యక్తిత్వం ఆమెది.

ఎపుడో ఐదు దశాబ్దాల క్రితం స్కూలు ఫైనలులో చదివిన చరిత్ర, భూగోళజ్ఞానాన్ని ఇటు ఆస్ట్రేలియాలోనూ, అటు అమెరికాలోనూ ఎన్నో ప్రదేశాలను సందర్శిస్తూ ఆయా ప్రదేశాల ప్రాముఖ్యతని జ్ఞప్తికి తెచ్చుకుని ఆపాదిస్తూ ఆనందించడం – ఎంతో ఆశ్చర్యంగా ఉంటుంది. అంతేకాదు, ముప్ఫై ఏళ్ళనాడు జరిగిన విషయాలని అపుడే చూసినట్టు కళ్ళక్కట్టేలా చెప్పగల అద్భుతమైన జ్ఞాపకశక్తి పిల్లల్లో మాకెవరికీ రాలేదనే చెప్పాలి. పుట్టిన ఏడాదిలో తప్పిన గండాలు – ఓసారి బామ్మ స్నానానికి వెళ్తూ తీసుకెళ్ళినపుడు కాలువలో కొట్టుకుపోతూ రక్షింపబడటం, మరో సందర్భంలో తేనెపట్టు పిసికి, ఒళ్ళంతా ముళ్ళతో అతి కష్టమ్మీద మృత్యుముఖాన్నించి బయటపడడం గురించి సందర్భం వచ్చినపుడలా బామ్మగారి నుండి విన్నది ఎన్నిసార్లయినా ఒకేలా చెప్పగలగడం అమ్మ జ్ఞాపకశక్తికి ఒక మచ్చుతునక.

పిల్లలందరి చదువులు, వివాహాలు వగైరా అన్ని బాధ్యతలూ సక్రమంగా నిర్వర్తించి ఇక హాయిగా పిల్లల కుటుంబాలతో గడపాల్సిన సమయంలో మామూలుగా ఎక్కడికీ వెళ్ళడానికి ఇష్టపడని అమ్మ, నేపాల్ వెళ్ళడానికి ఎందుకో ఎంతో ఉత్సాహం చూపించారు.

ఓ వైపు ఆదిలో హంసపాదుగా తుపానుల వల్ల రైలు ప్రయాణం వాయిదా పడినా, కలకత్తాలో స్ట్రైకు లెదురైనా పశుపతినాథుని చూడాలని పట్టుబట్టి మా దురదృష్టవశాత్తు 2005 అక్టోబరు 1వ తేదీన పుణ్యక్షేత్రాల మధ్య ప్రయాణిస్తూ ఖాట్మండులో జరిగిన బస్సు ప్రమాదంలో మమ్మల్ని, ముఖ్యంగా మా నాన్నగారిని, దుఃఖసాగరంలో వదిలి హఠాత్తుగా అంతర్థానమైన మా అమ్మగారు మాకు తీరని లోటు. స్వార్థం కొద్దీ – కొంచెం జబ్బుపడి వెళ్ళుంటే ఇంత బాధ వుండేది కాదు గదా – అనిపిస్తుంటుంది. తను మంచి పుస్తకాలు చదవడం ద్వారా మాలో సత్ప్రఠనాభిలాషని కల్గించిన మా అమ్మగారిని స్మరించుకునే అవకాశాన్ని ఇచ్చిన 'రచన'కి కృతజ్ఞతలతో, బహుమతి అందుకుంటున్న రచయిత(త్రి)ని అభినందిస్తూ....

బాబు (నరసింహారావ్), లత కుమ్మమూరి – హ్యూస్టన్, యు.ఎస్.ఏ.;
బేబీ (శ్రీలక్ష్మి), అశోక్ చించెల, భువనేశ్వర్;
రాజా (వరదరాజు), శ్రీదేవి ఆదూరి, భువనేశ్వర్;
శారదామణి, సుందర్ చౌదవరపు, అడిలైట్, ఆస్ట్రేలియా;
నాగశ్రీ, శ్రీనివాసు సర్వేపల్లి – బెంగుళూరు.

## బాల
## (1945-1959)
## విహంగ వీక్షణ సంపుటి





**Abroad:**
**US $70**
*(Including packing and forwarding charges by Air Mail)*





**1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to :**
**1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044**
**Ph : 040 - 2707 1500**

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly







# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య) న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)

బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (మమ్ములు)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు
(స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్‌లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాబ్జీ
'నానా' (వడ్డాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిళ్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి
(వై. రాంబాబు & శాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి

***1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)***

**Abroad: US $70** *(Including packing and forwarding charges by Air Mail)*

**Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500**










































